క్లుప్తంగా

రూరల్ డీసీపీగా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకారం



విజయవాడస్పోర్ట్స్: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ రూరల్ డీసీపీగా కె.శ్రీనివాసరావు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు తీసుకున్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా విశాఖపట్నం డీసీపీగా పని చేస్తున్న శ్రీనివాసరావును రాష్ట్ర హోం శాఖ జిల్లాకు కేటాయించింది. జిల్లా కమిషనరేట్‌లో బాధ్యతలు తీసుకున్న అనంతరం పోలీస్ కమిషనర్ టి.కె.రాణాను కలిసి మొక్కను అందజేశారు.

జూనియర్ డెవలపర్ కోర్సు ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న జూనియర్ డెవలపర్ కోర్సు ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఇంటర్, డిప్లామా ఏదైనా డిగ్రీ అపైన అర్హత కల్గిన అభ్యర్థులకు ప్రత్యేకంగా 3 నెలలు పాటు జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సుకు ఉచిత శిక్షణ కల్పిస్తున్నామన్నారు. ఈ ఉచిత శిక్షణ కోసం ఈ నెల 4వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కోర్సుకు ఎంపికైన విద్యార్థులకు నూతన సాంకేతికత తో కూడిన పరిజ్ఞానం తో ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ అనంతరం ప్రముఖ సంస్థలో ఉద్యోగావకాశాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్‌లు అందజేస్తామని తెలిపారు. మరింత సమాచారం కోసం కళాశాలలో స్వయంగాకానీ 7799669907 నంబరులో గానీ సంప్రదించాలన్నారు.

బిడ్డతో సహా తల్లి అదృశ్యం

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): బిడ్డతో సహా తల్లి అదృశ్యమైన ఘటన కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటర్‌కు చెందిన బోయిన శ్రీనివాసరావు, సంధ్యారాణి భార్యాభర్తలు. వీరికి పదేళ్ల కిందట వివాహం కాగా నాలుగున్నర ఏళ్ల పాప ఉంది. సంధ్యారాణి బ్యూటీ పార్లర్‌లో పని చేస్తుంది. గత నెల 30వ తేదీన శ్రీనివాసరావు పనిలో ఉండగా తండ్రి ఫోన్ చేసి ఇంట్లో సంధ్యారాణి, పాప కనిపించడం లేదని చెప్పాడు. దీంతో వెంటనే పని నుంచి ఇంటికి వచ్చిన శ్రీనివాసరావుకు ఇంట్లో ఫోన్ సిమ్ కార్డు కనిపించింది. దీంతో బంధువులు, స్నేహితులను ఆరా తీసినా ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): ఆటో ఢీకొని ఒకరికి గాయాలైన ఘటనపై కొత్తపేట పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అంబాపురం సాయిబాబా కాలనీకి చెందిన షేక్. గారిబ్ షరీఫ్ ఆటో నడుపుకుని జీవనం సాగిస్తుంటాడు. శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో ఆటో తీసుకుని ఫ్లైవోవర్ పైకి రాగానే ఎదురుగా వేగంగా వచ్చిన మరో ఆటో బలంగా ఢీ కొట్టింది. దీంతో షరీఫ్‌కు గాయాలు కాగా విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

పాయకాపురం(విజయవాడరూరల్): నున్న పోలీస్‌స్టేషన్ పరిధి శాంతినగర్‌లో ఉరివేసుకొని చందు(38) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. గతంలో ప్రెస్ రిపోర్టర్‌గా పని చేసిన గొన్నూరు చందుకి 2013లో వివాహం జరిగింది. మనస్పర్థల కారణంగా భార్యతో విడిగా ఉంటున్నాడు. వీరికి ఒక పాప ఉంది. ఈ నెల 1వ తేదీన ఇంటిపైన ఉన్న రేకులషెడ్డులో నిద్రించడానికి వెళ్లిన చందు కిందకి రాకపోవడంతో అతని తల్లి మొహ్మద్ బీబీజాన్ ఇంటిపైకి వెళ్లి చూడగా రేకులషెడ్డు తలుపులు వేసి ఉన్నాయి. తలుపులు తెరిసి చూడగా ఉరివేసుకొని మృతి చెందాడు. స్థానికుల సాయంతో మృతదేహాన్ని కిందకి దింపి పోలీసులకు సమాచారం అందించారు. బీబీజాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'చెస్'లో ఫిడే రేటింగ్ సాధించిన సూర్యతేజేష్

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): గత నెల తెలంగాణాలో జరిగిన బిలో 1600 ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్‌లో సింగ్‌నగర్ రామకృష్ణ చెస్ అకాడమీ విద్యార్థి మీసాల సూర్యతేజేష్ ఫిడే రేటింగ్(1164) సాధించాడని అకాడమీ డైరెక్టర్ ఎ.రామకృష్ణ తెలిపారు. మొత్తం తొమ్మిది రౌండ్లలో ఐదు రౌండ్లు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. అకాడమీ ఆధ్వర్యంలో సూర్యతేజేష్‌ను అభినందించారు. సూర్యతేజేష్ ఇలానే మరిన్ని విజయాలను సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు

వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆసిఫ్



మహిళకు సంక్షేమ పథకాల కరపత్రాలు అందిస్తున్న ఆసిఫ్, భాగ్యలక్ష్మి, రత్నకుమారి, పుణ్యశీల తదితరులు

భవానీపురం(విజయవాడపశ్చిమ): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ ఆసిఫ్ తెలిపారు. 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి, స్థానిక పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం విద్యాధరపురం లేబర్‌కాలనీలో విస్తృతంగా పర్యటించారు. కాలనీలోని గడప గడపకు తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే సమయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీరు, అభివృద్ధి పనుల గురించి స్థానిక మహిళలను ఆరా తీసినప్పుడు వారందరూ సంతోషం వ్యక్తం చేశారు. అభివృద్ధి అంటే సీఎం జగనన్న ప్రభుత్వంలోనే చూశామని చెప్పారు. అలాగే వివిధ సంక్షేమ పథకాల ద్వారా వేలాది రూపాయల లబ్ధి పొందుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో ఏ పని కావాలన్నా లంచం లేనిదే జరిగేది కాదని, సీఎం జగన్ పారదర్శక పాలనలో అవినీతికి తావు లేకుండా జరిగిపోతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలతోపాటు వైద్య సేవలు కూడా ఇంటి ముంగిటకే తీసుకొచ్చిన ఘనత సీఎం జగనన్నదేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ద్వారా మేలు జరిగిందనుకుంటేనే వచ్చే ఎన్నికల్లో ఓటెయ్యాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి కోరారు. ఆ విధంగా ధైర్యంగా చెప్పగలిగిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఏపీఐడీసీ చైర్‌పర్సన్ బండి నాగేంద్ర పుణ్యశీల, కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి, మైలవరపు మాధురి లావణ్య, మహాదేవు అప్పాజీ, పి.చైతన్యరెడ్డి, పార్టీ నాయకులు మైలవరపు దుర్గారావు, మైలవరపు కృష్ణ, కట్టా సత్తెయ్య, తంగెళ్ల రామచంద్రరావు, బంక చాముండేశ్వరి, పెద్ది రాజారావు, వీ మధులీల, అంకాని నాగరాజు, వల్లం రవికుమార్, గల్లా భగవాన్, వెలంపల్లి సుబ్బారావు, అద్దేపల్లి సత్యనారాయణ, వల్లెపు రాము, లేళ్లపూడి లాజర్, పోతిరెడ్డి సుబ్బారెడ్డి, ఎద్దు సురేష్, ఎస్‌కె జిలాని, డీ రాము, కారంపూడి రాధ తదితరులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి కేశినేని నాని విశేష కృషి

వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్



కేశినేని భవన్‌లో ఎంపీ కేశినేని నానికి పుష్ప గుచ్ఛం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

విజయవాడస్పోర్ట్స్: విజయవాడ నగరాభివృద్ధికి ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) చేసిన కృషి మరువలేనిదని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్‌కుమార్ అన్నారు. నగరంలోని కేశినేని భవన్‌లో ఎంపీ నానిని ఆకుల శ్రీనివాస్ పలువురు పార్టీ సీనియర్ నాయకులతో కలిసి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేశారు. పక్కా ప్రణాళికతో భవిష్యత్ తరాల సౌకర్యార్థం బెంజ్ సర్కిల్ రెండు ఫ్లై ఓవర్లు, వన్‌టౌన్‌లో కనక దుర్గ ఫ్లై ఓవర్ నిర్మాణంలో ఎంపీ నాని కృషి అభినందనీయమని చెప్పారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పెదకాకాని నుంచి అవుటపల్లి వరకు నాలుగు లైన్‌ల బైపాస్ రోడ్డు నిర్మాణం ఆయన హయాంలోనే మంజూరైనట్లు గుర్తు చేశారు. టాటా ట్రస్టు ద్వారా జిల్లా వ్యాప్తంగా పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా ఆరోగ్య సేవలు అందించడం, మారుమూల ప్రాంతాల్లో నివసించే వారికి ట్రాక్టర్ల ద్వారా మంచి నీటిని సరఫరా చేయడం వంటి తదితర సేవా కార్యమాలతో ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, పథకాలతో ప్రజలకు మరింత సేవచేయాలనే దృక్పథంతో కేశినేని నాని వైఎస్సార్ సీపీ లోకి రావడం శుభ పరిణామం అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి కేశినేని నానితో పాటు ఏడు అసెంబ్లీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. నాని రెండు లక్షల ఓట్లు మెజారిటీతో గెలుపొందటం ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పొదిలి చంటిబాబు, అల్లం పూర్ణచంద్ర రావు, యరజర్ల మురళి, ఆర్టీసీ సుబ్బారెడ్డి, మేళం చిన్నా, బొమ్ము రాము, సూరసాని రామిరెడ్డి, లేళ్ల లాజర్, ఎం.వెంగలరెడ్డి, కునిసెట్టి వెంకటేశ్వర రావు, బసవ బోసు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ జేఏసీ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కేశినేని నాని

భవానీపురం(విజయవాడపశ్చిమ): ఆంధ్రప్రదేశ్ దేవాలయాల కేశఖండన శాల నాయీబ్రాహ్మణ జేఏసీ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) ఆవిష్కరించారు. బందరు రోడ్‌లోని ఎంపీ కేశినేని కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు గుంటుపల్లి రాందాస్, ఉపాధ్యక్షుడు (శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం కేశఖండన శాల అధ్యక్షులు) రాలి వెంకట రమణ, రాష్ట్ర కార్యదర్శి, గౌరవ సలహాదారులు ఏజీఎల్ నారాయణ, సెక్రటరీ జి.హరి కిరణ్, ట్రెజరర్ ఎ.పూర్ణ కనకారావు, సభ్యులు అవిడి రాంబాబు, ఐ.ఆంజనేయులు, కె.కిషోర్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికి కృషి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న షేక్ ఆసిఫ్

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి అండగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త షేక్ ఆసిఫ్ అన్నారు. రాష్ట్ర దేవదాయ శాఖ కేశ ఖండనశాలల రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను శుక్రవారం ఆసిఫ్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 50కు పైగా కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వారిని గౌరవించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వాములను చేసిన జగనన్నకు అందరూ అండగా ఉండాలని కోరారు. అంతేకాకుండా జగనన్న ప్రభుత్వం నాయీ బ్రాహ్మణ కుటుంబలకు రూ.10 వేలు సాయం చేస్తుందని చెప్పారు. ప్రతి ఆలయంలో రాష్ట్ర స్థాయిలో ఆలయ ధర్మకర్తగా నాయీ బ్రాహ్మణ సంఘీయుడు ఉండే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. బీసీ వర్గానికి చెందిన వ్యక్తి రాష్ట్రంలో రెండో అతి పెద్ద ఆలయమైన దుర్గగుడికి చైర్మన్‌ను చేసి గౌరవించారన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు నాయీ బ్రాహ్మణ వర్గాలతో పాటుగా బీసీ వర్గాలన్నీ పని చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పశ్చిమ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న షేక్ ఆసిఫ్‌ను గెలిపించేందుకు నాయీ బ్రాహ్మణులందరూ కలిసి పని చేస్తారని నాయకులు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ నేత మైలవరపు దుర్గారావు, సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గుంటుపల్లి సుబ్బారావు, ఉపాధ్యక్షుడు ఏజీఎల్ నారాయణ, నాయకులు జీహరికిరణ్, ఎ.రాంబాబు, రాజేష్‌శ్వరావు, అనిల్, ఏఎస్ బాబు, సంతోష్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

మత్తుతో జీవితాలు నాశనం



మాట్లాడుతున్న ఏఎస్పీ రామకృష్ణ

లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యార్థులు ర్యాగింగ్, మాదక ద్రవ్యాల వినియోగం వంటి విష సంస్కృతికి దూరంగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా సెబ్ ఏఎస్పీ కేవీ రామకృష్ణ తెలిపారు. నగరంలోని కేవీఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాగింగ్, మాదకద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలపై సదస్సు నిర్వహించారు. యాంటీ ర్యాగింగ్, ప్రివెన్షన్ ఆఫ్ డ్రగ్ అబూజ్ అంశంపై నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేవీ రామకృష్ణ మాటాల్డారు. ర్యాగింగ్‌కు పాల్పడితే విధించే శిక్షలు గురించి అవగాహన కలిగించారు. ర్యాగింగ్ వంటి విష సంస్కృతికి అలవాటు పడకుండా స్నేహ పూరితమైన వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తుకు బానిసలైతే జీవితాలు నాశనం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ యు.సుబ్బారావు, న్యాయవాది అబ్దుల్ మతీన్, ప్రిన్సిపాల్ ఆచంట సునీత, సమన్వయకర్త డాక్టర్ జి. రమణ తదితరులు పాల్గొన్నారు.

12 మద్యం బాటిల్స్ పట్టివేత

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): జక్కంపూడి వైఎస్సార్ కాలనీలో అక్రమంగా నిల్వ చేసిన మద్యాన్ని కొత్తపేట పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. మద్యం విక్రయిస్తున్న యువకుడిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జక్కంపూడి కాలనీలో ఓ వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పళ్ల చక్రీ అనే యువకుడి ఇంటిపై దాడి చేయగా, 12 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఆహ్లాదంగా కాల్వ గట్లు

వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో విజయవాడ నగరంలోని కాలువ గట్లను సుందరంగా తీర్చిదిద్దారు. ఒకప్పుడు అత్యంత దయనీయంగా ఉన్న కాలువలు నేడు ఆధునికతను సంతరించుకున్నాయి. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి కాలువలు ఆధునీకీకరిస్తోంది. పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న బందర్ కాలువ వద్ద కాలువగట్లు పచ్చదనంతో ఆహ్లాదకరంగా మారాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులు ఆ సమీపంలో ఉన్న కాల్వగట్లపై సేదతీరుతున్నారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ





పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న బందర్ కెనాల్ కాలువగట్లపై నాడు చెత్తా చెదారంతో అధ్వానంగా ఉన్న దృశ్యం





నేడు అదే ప్రాంతంలో పచ్చదనంతో నిండిఉన్న దృశ్యం

వీఎంసీ బడ్జెట్‌కు స్థాయీ సంఘం ఆమోదం



స్థాయీ సంఘం బడ్జెట్ సమావేశం నిర్వహిస్తున్న వీఎంసీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగర పాలక సంస్థ 2024–25 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను వీఎంసీ స్థాయీ సంఘం ఏకగ్రీవంగా ఆమోదించింది. మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన ఈ సమావేశంలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి వీఎంసీకి సమకూరే ఆదాయం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే ప్రత్యేక నిధులు జమ, వీఎంసీ పలు అభివృద్ధికి చేసే ఖర్చుల నివేదికను అధికారులు స్థాయీ సంఘంలో ప్రవేశపెట్టారు. దీనిపై సభ్యులు ఆమోదిస్తూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు, నగరాభివృద్ధి రెండిటిని రెండు కళ్లుగా పరిగణించి 2024–25 సంవత్సరపు బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నామని చెప్పారు. శాఖధిపతులందరూ తమ శాఖలో 2023–2024లో కేటాయించిన బడ్జెట్, అయిన ఖర్చులు, వచ్చిన ఆదాయలు, 2024–2025 బడ్జెట్ అంచనాలను స్టాండింగ్ కమిటీ ముందు ఉంచారని తెలిపారు. కమిటీ సభ్యులు, శాఖాధిపతులతో చర్చించి ప్రజా ప్రయోజనాల గురించి అవసరమయ్యే బడ్జెట్ ప్రతిపాదనలు క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదించామన్నారు.

త్వరలోనే పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తాం



స్థానికులతో మాట్లాడుతున్న మేయర్ భాగ్యలక్ష్మి, ఆసిఫ్, యలకల చలపతిరావు

పూర్ణానందంపేట(విజయవాడ పశ్చిమ): పాత ఆర్ ఆర్‌పేటలో నివాసం ఉంటున్న పేదలకు త్వరలోనే ఇళ్ల పట్టాలు అందిస్తామని వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజక వర్గ ఇన్‌చార్జి షేక్.ఆసిఫ్ తెలిపారు. గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పలువురు పేదలు తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆసిఫ్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ యలకల చలపతిరావుతో కలిసి స్థానిక 222వ సచివాలయంలో స్థానికులతో సమావేశం నిర్వహించారు. మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి సచివాలయం పరిధిలోని 72 మందికి త్వరలోనే ఇళ్ల పట్టాలను మంజూరు చేసేలా చూస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు రబ్బానీ, వాసా బాబు, నాసర్‌వలీ, కరీం, అలీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగనన్నకు అండగా మైనార్టీలు

వైఎస్సార్ సీపీ పశ్చిమ ఇన్‌చార్జ్ ఆసిఫ్



మదీనా మస్జిద్‌లో మైనార్టీ పెద్దలతో ఆసిఫ్

భవానీపురం(విజయవాడపశ్చిమ): రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఎంతో మేలు చేస్తున్న సీఎం జగనన్నకు మైనార్టీలంతా అండగా నిలబడి వచ్చే ఎన్నికల్లో ఆయన్నే మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ ఆసిఫ్ కోరారు. విద్యాధరపురం లేబర్‌కాలనీలోగల మదీనా మస్జిద్‌ను ఆయన శుక్రవారం సందర్శించి కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం మత పెద్దలతో కలిసి నమాజ్ చేశారు. అనంతరం మస్జిద్ ఆవరణలో ఆసిఫ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి తరువాత అంతకంటే ఎక్కువ కృషి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా మైనార్టీల ఎదుగుదలకు సీఎం జగన్ నేక కార్యక్రమాలను అమలు చేశారని చెప్పారు. గత ప్రభుత్వం మంత్రివర్గంలో ముస్లిం మైనార్టీలకు స్థానం కల్పించలేదని, ఎన్నికలకు ముందు మాత్రమే మమ అనిపించారని గుర్తు చేశారు. అదే విధంగా గుంటూరులో మైనార్టీ యువతపై దేశద్రోహం కేసు పెట్టించి చితకబాదించిన చంద్రబాబు మైనార్టీల ద్రోహి అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మాత్రమే మైనార్టీ నేతకు డెప్యూటీ సీఎం పదవినిచ్చి గౌరవించారని చెప్పారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కూడా సముచిత స్థానాలు కల్పించిన ఘనత జగనన్నదేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో మదీనా మస్జిద్ వెల్ఫేర్ కమిటీ గౌరవ అధ్యక్షులు షఫీ ఉల్లా, హాజీ ఉస్మాన్ బేగ్, అధ్యక్షులు ఎస్‌కె సత్తార్, ఉపాధ్యక్షులు షేక్ కరీం, సెక్రటరీ ముజీబ్ బేగ్, ట్రెజరర్ అబ్దుల్ ఇక్బాల్ బాషా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేద్దాం

పశ్చిమ ఇన్‌చార్జి షేక్ ఆసిఫ్



మాట్లాడుతున్న ఆసిఫ్

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా దెందులూరులో నిర్వహిస్తున్న సిద్ధం బహిరంగ సభను విజయవంతం చేయాలని ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త షేక్ ఆసిఫ్ కోరారు. ఈ సందర్భంగా ఆసిఫ్ తన కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ కార్పొరేటర్ల సమావేశాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఆసిఫ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ నుంచి సిద్ధం సభకు తరలివెళ్లేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అత్యధికంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లనున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఏ ప్రతిపక్ష పార్టీ ఇప్పటి వరకూ కనీసం ఎన్ని సీట్లు పోటీ చేయాలనే అంశాలపై సైతం స్పష్టతకు రాలేదన్నారు. టీడీపీ, జనసేనలు కలిసి పోటీ చేస్తామని చెబుతున్నా, వారి మధ్య ఇప్పటి వరకూ సయోధ్య లేదని వారి ప్రకటనలను బట్టి అర్థమవుతుందన్నారు. కానీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సిద్ధమైందని స్పష్టం చేశారు. తమ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అద్భుతమైన పరిపాలన జరుగుతోందన్నారు. తన వలన మేలు జరిగితేనే ఓటు వేయండని ధైర్యంగా అడుగుతున్న నాయకుడు జగనన్న మాత్రమేనన్నారు. అదే బాటలో అభ్యర్థులను సైతం ప్రకటించారని వివరించారు.

బహుముఖ ప్రతిభాశాలి ఆచార్య ఆత్రేయ



సభలో మాట్లాడుతున్న రమాసత్యనారాయణ, వేదికమీద విజయలక్ష్మి, బలరామకృష్ణమూర్తి

విజయవాడ కల్చరల్: బహుముఖ ప్రతిభాశాలి ఆచార్య ఆత్రేయ అని విశ్వమాతా ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు నిడుమోలు రమాసత్యనారాయణ అన్నారు. మహానటి సావిత్రి కళాపీఠం ఆధ్వర్యాన గాంధీనగర్‌లో హనుమంతరాయ గ్రంథాలయంలో శుక్రవారం నాటక, సినీ మాటలు, పాటల రచయిత ఆచార్య ఆత్రేయ స్ఫూర్తి సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రమాసత్యనారాయణ మాట్లాడుతూ ఆత్రేయ పాటల రచయిత మాత్రమే కాదని అనేక నాటకాలు రచించినట్లు తెలిపారు. సావిత్రి కళాపీఠం వ్యవస్థాపకురాలు పరచూరి విజయలక్ష్మి మాట్లాడుతూ 1951లో దీక్ష సినిమాతో ఆయన సినీ ప్రస్థానం ప్రారంభమైందన్నారు. మూగ మనసులు సినిమాలోని పాటలతో ఆయన మనసుకవిగా స్థిరపడ్డారని తెలిపారు. గాయనీ గాయకులు సుధారాణి, విష్ణుప్రియ, హరికృష్ణ, వడ్డాది కామేశ్వరి, ఆదిరాల జయప్రభ ఆత్రేయ రచించిన సినీ గీతాలను ఆలపించారు. రంగస్థల నటుడు కొప్పుల ఆనంద్ సభను నిర్వహించారు. బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పరపు బలరామకృష్ణమూర్తి, జ్యోతిష్య శాస్త్రవేత్త ప్రసూనా రామన్, విశ్రాంత పోలీస్ అధికారి కే డేవిడ్‌రాజు, శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● **మధురానగర్:** అయోధ్యనగర్ శ్రీదత్త సాయి శివకామేశ్వరీ పీఠంలో ఈ నెల 8వ తేదీ గురువారం మాస శివరాత్రి పురస్కరించుకొని లోక కల్యాణార్థం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు పీఠం వ్యవస్థాపకుడు అవ్వా హేమసుందర వరప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం 5 గంటలకు స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అన్నాభిషేకం జరుగుతుందని పేర్కొన్నారు.